## 4

## విజయవంతమైన మీ వివాహానికి ...

# ప్రేమయే మూలమని గుర్తించుడి

నీవు వివాహము చేసుకొన్నప్పుడు నీ వివాహము చాలాకాలము నిలిచియుండాలని కోరుకుంటావు. మీ వివాహము జీవితకాలము ఉండాలంటే దానికి కావలసింది నిబద్ధత. మీరు మీ భాగస్వామి, ఇద్దరును వివాహానికి బద్ధులైయుండి ఒకరి యెడల ఒకరు నిబద్ధత కలిగి యుండవలెను. మీ నిబద్ధత కావలసినంత బలమైనదైతే అప్పుడు మీ వివాహము సమస్త సమస్యలను అధిగమించును.

ఏది ఏమైనప్పటికి బలమైన నిబద్ధతకు మూలము ప్రేమ. మీ ప్రేమ గనుక చాలినంత గొప్పదైతే అది మీ నిబద్ధతను నిలుపగలదు మరియు నిలుపును.

ప్రేమ అనేది నిబద్ధతకు మూలమని చెప్పుటలో అర్థమేమి? గ్రీకు దేశస్తులు "ప్రేమను" సూచించు వివిధ రకాలైన నాలుగు పదాలను కలిగియున్నారు. ఈ నాలుగు రకాల ప్రేమలో ప్రతి ఒక్కటి కూడా సంతోషమైన వివాహమునకు ప్రాముఖ్యమైనది.

### *EROS* - లైంగిక ప్రేమ

గ్రీకు దేశస్తులు కనుగొనిన మొదటి రకమైన ప్రేమ *eros* అనగా శృంగార సంబంధమైన ప్రేమ (eros) అనే పదము "erotic" అనే ఆంగ్ల పదములో కనుగొనబడును. *"Eros"* అనే పదము గ్రీకు క్రొత్త నిబంధనలో కనిపించకపోయినప్పటికి, దాని యొక్క భావం దానిలో కనిపిస్తుంది (ఉదాహరణకు, 1 కొరింథీయులకు 7 చూడు). క్రొత్త నిబంధన లైంగిక సంబంధమైన ప్రేమను ఖండించుట లేదు గాని దానిని వివాహ సంబంధములోని పానుపుకు మాత్రమే పరిమితం చేస్తుంది. పాత నిబంధనలోని పరమగీతములో ఈ రకమైన ప్రేమ ప్రసిద్ధికెక్కినది!

అవును నూతనముగా వివాహము చేసుకొన్న వారి విషయములో లైంగిక సంబంధమైన ప్రేమ వారి యొక్క సంబంధములో ప్రాముఖ్యమైన పాత్రను వహించుచున్నది. వివాహములో శృంగారమనేది అనుభవించదగినది. వివాహసంబంధములో ఒక్కటైన జంటమధ్య ఐక్యతను సాధించుటయే దాని యొక్క అర్థమై ఉండవలెను.

ఏదేమైనప్పటికి, ప్రారంభములో వివాహపు జంట మధ్య శృంగారము వలనైన అనుభూతి ఎక్కువగా ఉన్నప్పటికి అది తరువాత తగ్గిపోయి, విసుకుపుట్టించినదిగాను మారిపోవును. సంవత్సరాలు గడుస్తున్న కొలది కొంతమంది వివాహితులు తమ కలయికలనుండి చాలా తక్కువగా అనుభూతిని పొందుదురు. ఈ వాస్తవము వివాహపు జంటలు చేయవలసిన రెండు విషయాలను సూచిస్తుంది.

**లైంగిక సంబంధాన్ని పెంచుకొనుట**

వివాహపు జంట మధ్య శృంగారము కాలక్రమములో మందగించునట్టు చేయు

కార్యకలాపాలను నిరోధించవలెను. వారి శృంగారము ఆసక్తికరమైనదిగాను మరియు ఆనంద భరితమైనదిగాను చేసుకొనుటకు ఇరువురు భాగస్వాములు వారు చేయవలసినదంతయు చేయవలెను. భర్త ఎన్నడును భార్యను ప్రేమించడం మానకూడదు. మరియు ఆమెకూడా తన భర్తను ఆకర్షించుట ఎన్నటికి మానకూడదు. వివాహ జంట మధ్య శృంగార జీవితము మరింత సంతోషకరముగా చేసుకొనుటకు ఆసక్తి చూపినట్లయితే, ఎలా అనగా వారు చేస్తున్నట్లుగా తమ ఇంటిని శుభ్రంగా ఉంచుకొనుట, ఇంటిని పునరుద్ధరించుట చేసినట్లయితే వారి యొక్క శృంగార సంబంధమైన ప్రేమ పెరుగుటకే కానీ తగ్గుటకు గల కారణాలేమి ఉండవు.

**భార్యాభర్తలు లైంగిక సంబంధమును కొనసాగించండి**

దీనికి అధనముగా, సంవత్సరాలు గడుస్తున్న కొలది వారి మధ్య శృంగార తీవ్రత తగ్గుముకము పట్టుననేది వాస్తవము. వివాహము ఆరోగ్యవంతమైనదిగా ఉండుటకు శృంగారము ఒక్కటే ప్రాముఖ్యమైనది కాదన్న విషయాన్ని సూచిస్తుంది. వివాహములో శృంగారమనేది ఆనందకరమైనది; అది వివాహ బంధాన్ని దృఢముగా చేయును; కానీ అది మాత్రమే చాలదు! కాలము గడుస్తున్నకొలది లైంగీక ఆకర్షణ అనేది తగ్గిపోవుట లేదా వాడి పోవుటయనేది అనివార్యము. వివాహము జరిగినప్పుడంత బరువుగా భార్యలేకుండిన, భర్త తన జుట్టునంతా కోల్పోయి బట్టతలగా మారినా, తన నడుము చుట్టూ క్రొవును కలిగి లావుగా మారినా అప్పుడు ఆ వివాహన్ని బలముగా ఉంచునది శృంగార సంబంధమైన ప్రేమకాదు! నీవు వివాహము చేసుకొనినప్పుడు అతి ప్రాముఖ్యమైన శృంగార పరమైన ఆకర్షణ మీ వివాహాన్ని 50 సంవత్సరాల వరకు నిలువలేదని గ్రహించవలెను. శృంగారప్రేమతో పాటు మీకు మరికొన్ని రకాల ప్రేమలు కావలెను.

## *STORGE* - కుటుంబ సంబంధమైన ప్రేమ

గ్రీకు పద సముదాయములోని ఇంకొక రకమైన ప్రేమ *storge* అనగా కుటుంబ సంబంధమైన ప్రేమ మరియు అనురాగం. క్రొత్త నిబంధనలో ఇది వ్యతిరేకార్థముతో కనబడుతుంది.[1] డేవిడ్ రోపర్ ఇలా అన్నాడు,

> ఇది సమీప బందుత్వము గల వారి మధ్య గల ప్రేమ లేదా భక్తి. ఇహసంబంధమైన సాహిత్యములో ఇది ఒక పాలకుడికి లేదా దేశానికి చివరకి విగ్రహారాధికులైన వారి యొక్క కుటుంబ దేవతల విగ్రహానికి చూపు భక్తికి ఆ పదము ఉపయోగించబడింది ...
>
> వెండల్ బ్రూమ్ దీనిని "ఆంట్‌మిన్నీ లవ్" అని పిలుస్తాడు. మాకు మిమ్మీ అనే అత్త అంటే చాలా ఇష్టము, మేము ఆమెకు సహాయపడతాము, ఆ సహాయము ఆమె యొక్క భౌతిక సంబంధమైన ఆకర్షణపై ఆధారపడినదికాదు. కానీ, ఆమె మా అత్త అని మాత్రమే ఆమెకు సహాయం చేస్తాము. ఆమె ఒక వేళ వృద్ధురాలై, చెవిటిది, గ్రుడ్డిదైననూ ఆమె ఇంకను మా అత్తయైన మిన్నీయే.[2]

Vine అనువాదు *storgos* (the noun form of *storge*) అనగా "పిల్లలపై చూపు ప్రేమ" ప్రత్యేకముగా తలిదండ్రులు పిల్లలకు చూపు ప్రేమ మరియు పిల్లలు తలిదండ్రులకు చూపు ప్రేమ అని చెప్పాడు.[3]

ప్రేమ (*storge*) అనగా కుటుంబ సంబంధమైన ప్రేమ, భార్యభర్తలు కుటుంబములో

భాగము కాబట్టి వారు ఒకరికొకరు ఏదోఒక ప్రమాణాన్ని చేసుకోవాలని సూచిస్తు ఈ ప్రేమను భార్యభర్తల సంబంధానికి అన్వయింపచేయవచ్చు, వాస్తవానికి సమాజ శ్రేయస్సు అనేది వివాహ ప్రమాణాలకు కట్టుబడి ఆ సమాజములో జీవిస్తున్న అనేక సభ్యులపై ఆధారపడి ఉంటుంది. మర్యాద భావము, సమాజానికి లేదా దేశానికి ఏది మేలైనదో ఆలోచన చేయుట. ఒకడు తన భాగస్వామికి బాధ్యుడవ్వాలనే ఆలోచన, భాధ్యతలను నెరవేర్చాలనే కోరికు ఇవన్ని కూడా కుటుంబ సంబంధమైన ప్రేమకు సరిసమానమైనవి. అటువంటి విలువలు లేదా భావాలు సమాజ శ్రేయస్సుకును, ఆ వివాహములో భాగస్వాములైన వారికిని, పిల్లలకు, మరియు ఆ వివాహపు జంట మధ్య శృంగార ప్రేమ తగ్గిపోయిన తరువాత ఆ వివాహపు జంట శ్రేయస్సు కొరకు ఆ వివాహాన్ని చాలా కాలము వరకు స్థిరముగా ఉంచుతుంది.

## *PHILIA* - స్నేహసంబంధమైన ప్రేమ

వివాహ బంధానికి మరీ ప్రాముఖ్యమైనదేమనగా, స్నేహసంబంధమైన ప్రేమ. రోపర్ ప్రకారము *philia* అనే స్నేహ సంబంధమైన ప్రేమను సూచించు పదము క్రొత్తనిబంధనలో ఒక సారి మాత్రమే ఉపయోగించబడింది (యాకోబు 4:4లో ఇది "స్నేహమని" తర్జుమా చేయబడింది) అయితే *phileo* అనే పదము 25 సార్లు కనిపిస్తుంది. సువార్తలలో ముఖ్యముగా యోహాను సువార్తలో ఇది 21 సార్లు కనిపిస్తుంది.[4] *philos* అనే పదము "స్నేహితుడు" అనే ఒక విధముగా మాత్రమే తర్జుమా చేయబడి ంది. దీనికి మూలము "సహోదర ప్రేమ" మరియు "philanthrophy" అనగా "మనుష్యుల ప్రేమ"[5] అని అర్థమిచ్చు "ఫిలదెల్ఫియా" అను మిశ్రమ పదము నుండి గ్రహించబడింది.

వివాహము చేసుకొనుటయంటే ఏమిటో మీరు ఎప్పుడైన ఒక క్షణం ఆగి ఆలోచించారా? ఒక విషయమేమిటంటే మీరు ఒక వ్యక్తితో, మీ భార్యగాని రానున్న 50 సంవత్సరాలు లేదా దేవుడు అనుగ్రహిస్తే అంతకంటే ఎక్కువ మీరు మీ భార్యతో జీవిస్తారని అర్థము. మీరు కలసి పడుకొని నిద్రపోయి తెల్లవారి లేచినప్పుడెల్లా మీరు చివరిగా నిద్రపోయేముందు చూసేది ఆమె ముఖమే మరియు నిద్రలేవగానే చూసేది ఆమె ముఖమే. ఒక 50 సంవత్సరాలు కలిసి బ్రతికిన ఆ కాలములో ఇద్దరు కలిసి కనీసము రోజుకు రెండుసార్లు భోజనము చేసిన మొత్తము మీద మీరు కలిసి 36,000 సార్లు కలిసి భోజనము చేసిన వారిగా ఉందురు! నిద్రపోయిన గంటలను విడిచి, లేదా మీ సమీపములో మీరు గడిపిన సమయాన్ని విడిచిపెట్టగా మొత్తము మీద మీరు వారానికి 72 గంటలు ఒకరితో ఒకరు కలిసి గడిపెదరు.

ఆ వ్యక్తితో మీరు చాలా సమయాన్ని గడుపుతారు కాబట్టి మీరు స్నేహితులగునట్లు, మంచి స్నేహితులగునట్లు ఒకరి కొకరు సహకరించుకోవాలి. ఎలా మీరు దానిని చేయగలరు? మీరు ఒకరిని స్నేహితునిగా చేసుకోవాలంటే లేదా నీ స్నేహితుని నిలుపుకోవాలంటే నీవు స్నేహపూర్వకముగా వ్యవహరించాలి. ... పరస్పరము ఇద్దరికి ఆసక్తికరమైన విషయాలను కనుగొనుటకు వాటిపై శ్రద్ధ చూపవలెను. ... మీరు మీ భార్యలను ఆమె యొక్క భావాలను మీరు కూడా పంచుకొందురు. నీ స్నేహితుడు ఇబ్బంది పడినప్పుడు ఆయన పట్ల జాలి కలిగియుండుము. ఒకరికొకరు స్థిరముగా ప్రోత్సహించుకొనుము. ఆ విధముగా మీరు మీరే ఇతర దానికంటెను నీవు నీ భాగస్వామిలో సమయాన్ని గడుపుటకు ఆమెకు ప్రాధాన్యత ఇవ్వవలెను.

## *AGAPE* - క్రైస్తవ ప్రేమ

"ప్రేమకు" నాల్గవ పదము క్రొత్త నిబంధనలో అగాపే *agape* అనునది ప్రేమ కొరకైన ప్రియమైన వారము ఇది మనుష్యుల యెడల దేవుని యొక్క "ప్రేమను" సూచించుటకు (ఉదాహరణగా, యోహాను 3:16). మరియు పాపులకొరకు క్రీస్తు సిలువపై మరణించుటలో చూపిన ప్రేమకై ఉపయోగించబడింది (ఉదాహరణగా గలతీయులకు 2:20 చూడు). ఒకరినొకరు ప్రేమించుకోవాలని బైబిల్ చెప్పినప్పుడు క్రైస్తవులు కలిగియుండాలని ఆజ్ఞాపించిన ప్రేమ (యోహాను 13:34; 1 యోహాను 4:7; మత్తయి 22:39). ఎఫెసీయులకు 5:25–33 ప్రకారం ఇది భర్తలు తమ భార్యల కొరకు కలిగియుండాలని బైబిల్‌చే కోరబడిన ప్రేమ:

> పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను. అటువలెనే పురుషులు కూడ తమ సొంతశరీరముల వలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు. తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము. గనుక అలాగే క్రీస్తుకూడా సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏక శరీరమగుదురు. ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను. మెట్టుకు మీలో ప్రతిపురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను.

### అగాపే (*Agape*) అనగానేమి?

అసలు ఈ *అగాపే* (*agape*) ప్రేమ ఏమిటి? ఇది కేవలము భావోద్రేకం కాదు. ఇది తప్పని సరిగా ఒకరికొకరు ఇచ్చుపుచ్చుకొనవలసిన ప్రేమ కాదు. ఇది కేవలము ప్రేమను పొందుటకు అర్హులైన వారి కొరకు మాత్రమే చూపవలసిన ప్రేమ కాదు. ఇది వ్యక్తిగతమైన ప్రేమ కాదు[6] ఇది తాను ప్రేమించిన వారి మేలును వెదకుతూ తన్నుతాను సమర్పించుకొను ప్రేమ. దీనిలో ప్రేమ యొక్క భావము కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేమింపబడబోయే వ్యక్తి ప్రేమకు అర్హుడైయుండాలని చూడదు.[7]

అటువంటి ప్రేమ క్రీస్తులో చాలా ఎక్కువగా ఉదహరించబడింది. తాను రక్షించుటకు వచ్చిన ప్రజలు రక్షించబడుటకు యోగ్యులైయ్యేంతవరకు యేసు వేచియున్నాడా? కాదు "మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమీయులకు 5:8).

పౌలు ద్వారా 1 కొరింథీయులకు 13:4–7లో గల *agape* ప్రేమ యొక్క స్వభావమును పరిగణలోనికి తీసుకొనుట అగాపే అనే ప్రేమను వర్ణించుటకైన ఓ చక్కని మార్గము:

> ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడవదు; స్వప్రయోజనమును

విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమను మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును.

ఈ విధమైన స్వభావములను కలిగియుండినవాడు ప్రేమింపదగినవాడు; కాబట్టి, ఇటువంటి వ్యక్తితో జీవించుట చాలా సులువు. మీ వివాహము చిరకాలము నిలవాలంటే, ప్రేమించే వ్యక్తివి కమ్ము. ఉదాహరణకు, ఈ రకమైన ప్రేమతో తన భార్యను ప్రేమించు క్రైస్తవుడైన ఒక భర్తను ఎలా వర్ణించవచ్చును?

> … అయన ఆమె ఎడల "సహనమును" మరియు "దయను" కలిగియుండును. అతను ఆమె యెడల గర్వియై యుండడు. ఆమె యెడల ఆయన "అమర్యాదగా" ప్రవర్తించడు. ఆయన ఆమె యెడల మర్యాదగా వ్యవహరించాడు; ఆమె అక్కరగల వాటియెడల అతడు "స్వార్థాన్ని" కోరడు. అతను తొందరగా "కోపపడడు." ఆమెవలన కలిగిన నష్టమును లెక్కించడు. (ఆమె యొక్క తప్పులను బట్టి పగను పెంచుకోడు!) ఆయన "సమస్తమును భరించును." (ప్రతిదానిలో ఆమెను ప్రేమించును), మరియు ఆయన ఆమెను "అన్ని విషయములలోను నమ్ముతాడు" (దేనిలోను ఆమెను అనుమానించడు).[8]

చిరాకాలము నిలుచు వివాహానికి *"అగాపే"* అనేది మూలము. శృంగార సంబంధమైన ప్రేమ వాడ బారి పోయినప్పుడు భాద్యతల ఒత్తిడిలేనప్పుడు స్నేహమనేది అసాధ్యమైనప్పుడు క్రైస్తవ ప్రేమ అనగా అగాపే ప్రేమ ఒక వివాహమును అన్ని సందర్భాలలో స్థిరముగా ఉంచును. అటువంటి ప్రేమ "మంచిలోనైన లేక చెడులోనైన, ఐశ్వర్యములోనైనా లేక పేదరికములోనైన, ఆరోగ్యములోనైన లేక అనారోగ్యములోనైన" సహించును. ఎందుకు? ఎందుకనగా ఈ రకమైన ప్రేమను ఆచరించువారు తమను గురించి కాక తాము ప్రేమించిన వారిని గురించి ఎక్కువగా చింతిస్తారు. ఇద్దరు మనుష్యులు ఎవరికి నచ్చినట్లు వారు జీవించుటకు బదులు ఒకరికొకరు అగాపే ప్రేమలో ప్రేమించుకొనుచూ, ప్రతి ఒక్కరు ఇతరులకు ప్రాముఖ్యమైన వాటిని చేయుటకు నిశ్చయించుకొందురు.

### *అగాపే* ప్రేమ ఏమి చేయును: కొన్ని ఉదహరణలు

*అగాపే* అనగా ఒకని భార్య తన భర్త గుడ్డివాడైనప్పుడు అతని యొక్క అవసరాలను తీరుస్తూ తను చేసుకోవాడానికి కష్టమైనవాటిని చేసుకొనుటలో తనకు సహకరించుట ద్వారా చూపు ప్రేమ. ఇది ఒకని భార్య రోగముచే బలహీనురాలైననూ తన యెడల ప్రదర్శించు ప్రేమ అగాపే ప్రేమ. పక్షవాతముచే పీడింపబడి భోజనము సిద్ధపరచలేక, ఇంటిని శుభ్రంచేయలేక ఇక తన భర్త యొక్క అవసరాలు తీర్చలేని భార్యయెడల తన భర్త చూపు ప్రేమ. ఒక స్త్రీ తన భర్త అనేక సంవత్సరాలు లేదా మరణము వరకు కదలలేడని తెలిసి అతని యెడల చూపు ప్రేమ.

*అగాపే* ప్రేమ లేకపోవుట, 20 సంవత్సరాలుగా ఒకనికి భార్యగా ఉండిన స్త్రీని విడిచి ఆమెకు విడాకులు ఇచ్చి ఆమె కంటే తక్కువ వయస్సుగలదానిని పెండ్లి చేసుకొనునట్లుగా చేయును. ఈ అగాపే ప్రేమ లేకుండడంవలన తన భర్త తనకు నచ్చకుండును, లేదా భార్య తన యొక్క అవసరాలు కోరికలు తీర్చనప్పుడు చిన్నపుచ్చుకొని యుండవచ్చు. అగాపే

ప్రేమను పెంచుకోలేనివారు తన భాగస్వామిని అనగా ఎవరైతే సరిగ్గా గౌరవించరో వారి విషయంలో అవిశ్వాసిగా తీర్చబడును.

**ఎలా *అగాపే* ప్రేమ ఎదుగును**

ఈ *రకమైన* ప్రేమతో ఒకనిని ప్రేమించుట సవాళుతో కూడినది. *అగాపే* ప్రేమను కలిగి యుండుటకు సమస్త మానవ స్వభావమును విడిచి – సహజముగా వారి యొక్క ఆలోచన చొప్పున వారు చేయువాటిని చేయుటను తిరస్కరించిరి – దేవుని యొక్క పోలికను ధరించి ఆయన వలే ఉండుటకు (చూడు 2 పేతురు 1:4) దేవుడు పిలుపునిచ్చుచున్నాడు. ఏది ఏమైనప్పటికి తన పిల్లలు ఎలా వుండాలని బైబిల్ చెప్పుచున్నదో అలాగుండుటకు ఆయన తన పిల్లలకు సహకరించును. ఇతరులను, భార్యను కూడ సరియైన రీతిలో ప్రేమించుటకు ఆయన వారికి బలమిచ్చును. మరియు ప్రేమించుటలో ఎవరు కూడా రాత్రికి రాత్రికే సంపూర్ణులు కావాలని ఆయన కోరుకొనుట లేదు. ఇతరులను క్రీస్తు ప్రేమించినట్లు ప్రేమించుటయనేది జీవితకాలపు అన్వేషణ. మీరు ఎలా వుండవలసిన వారైయున్నారో అలాగుండుటకు ఆ మార్గములో ప్రయాణమును ప్రారంభించండి మరియు అప్పుడు మీ వివాహము యొక్క ప్రతిఫలము లభించును.

## ముగింపు

మీరు మీ భాగస్వామి కొరకై నాలుగు రకాల ప్రేమను కలిగియుండినట్లయితే మీ వివాహము జీవితకాలము నిలుచును. మీరు ఏ ప్రేమికురాలనుండియైతే లైంగిక సంతృప్తిని ఇచ్చిపుచ్చుకొందురో మీ భార్యను కూడ మీరు ప్రేమికురాలవలె చూడవలెను. మీరు మీ సాంఘీక ఆచారాలను బట్టి జతచేయబడ్డారో ఆ సాంఘీక ఆ చారాలకు బద్ధులైయుండి వాటిని కొనసాగించువారైయున్నారని గుర్తించుకొనండి. మీరు మీ భార్యను లేదా భర్తను మీరు అతని సన్నిహితముగా వ్యవహరించు మీ స్నేహితుని వలె పరిగణించుము. అంతకంటే ఎక్కువగా మీరు మీ భార్యతో సమయమును గడుపుటకు సమయాన్ని వెతకవలసినవారై యున్నారు. మీ భాగస్వామి దేవుని యొక్క స్వరూపమును దేవునిచే ప్రేమించబడింది. ఎవరికొరకైతే క్రీస్తు చనిపోయి వారిని ప్రేమించినవాడుగా ఉన్నాడో ఆ క్రీస్తువలే మీరు వారిని ప్రేమించునట్లు వారును దేవుని యొక్క సృష్టియై యున్నారు. తన్ను తాను సమర్పించుకొనుచు తాను ప్రేమించిన వారికొరకు మేలైనది కోరుకొనే ప్రేమ నిస్వార్థ పూరితప్రేమతోను ఎటువంటి యోగ్యతను కోరుకొనక తిరిగి ఏది ఆశించని ప్రేమతోను వారిని ప్రేమించండి. మీరు అలా ప్రేమించినట్లయితే మీ వివాహము నిలుచును.

*So You're Getting Married* అనే పుస్తకములో H. Norman Wright దీనిని గూర్చి చక్కగా వివరించాడు. వివాహమనేది "ప్రేమించుటకు సమర్పించు కొనుటను"[9] కలిగియుందని చెప్పాడు. మీరు వివాహము చేసుకొనేటప్పుడు, దేవుడు మీకొరకు కలిగియున్న ప్రేమతో మీరు జీవించిన కాలమంతా మీ భార్యను ప్రేమించెదరని మిమ్మును మీరు బద్దులుగా చేసుకొనుచున్నారు.

సూచనలు

[1]రోమీయులకు 1:31 మరియు 2 తిమోతి 3:3లో గ్రీకు వాక్యములో *astorgos* (దీనిలో *a* అనేది *storgos* యొక్క ఆలోచనను వ్యతిరేకార్థముగా మార్చుచున్నది. అది ఈ క్రింది విధముగా ఉంటుంది), దాని యొక్క తర్జుమా "ప్రేమించని." ఇతర తర్జుమాలు ఈ మాటలను "సాధారణమైన ప్రేమ లేక" (KJV; ASV) అని భాషాంతరముగావించుచున్నాయి. Phillips' తర్జుమా ఈ రకమైన ప్రేమలేని వారు "తల్లిదండ్రుల యొక్క భాద్యతను అపహసించుచున్నారు" అని రోమీయులకు 1:31ను సూచించబడగా RSV, NRSV, NIVలో "దయలేని" అను తర్జుమాను కలిగియున్నాయి. *Storge* అనునది రోమీయులకు 12:10లో గల "సహోదర ప్రేమగా" (KJV) లేదా "సహోదర దయగా" (RSV) తర్జుమా చేయబడిన మిశ్రమ పదములో బాగుగా ఉంది. [2]David Roper, *Getting Serious About Love* (Searcy, Ark.: Resource Publications, 1992), 19. [3]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 16. [4]రోపర్, 21. (స్నేహము) అని నూతన నిబంధనలో కనిపించే ప్రదేశాలేవనగా యోహాను 11:36 లాజరు చనిపోయిన తరువాత అతని సమాధి వద్ద యేసు కన్నీళ్ళు విడుచుచుండినప్పుడు "అతనిని ఏలాగు ప్రేమించెను" అని యేసు చెప్పిన చోట; మరియు యోహాను 21:15, 16. 17, ప్రేమను గూర్చి పేతురు యేసుకు సమాధాన మిచ్చిన చోట "నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవే యెరుగుదవని చెప్పినప్పుడు" అలాగే 1 కొరింథీయులకు 16:22; తీతు 3:15; ప్రకటన 3:19లలో కనిపించును. [5]Ibid., 20. [6]"సహోదరులపట్ల ప్రదర్శించినను లేదా సాదారణ వ్యక్తులయెడల ప్రదర్శించినప్పటికిని క్రైస్తవ ప్రేమ అనేది అకస్మత్తుగా జరుగునది కాదు. అన్ని వేళలలో ఇది ఇష్టపూర్వకంగా జరుగదు; లేదా ఎవరుతోనైతే నూతన సంబంధము ఏర్పడునో వారి యెడల కూడ చూపబడదు. ప్రేమ అనేది అందరి యొక్క క్షేమము కోరుకొనును రోమీయులకు 15:2 ..." (C. F. Hogg and W. E. Vine, *The Epistles to the Thessalonians* [Grand Rapids, Mich.: Kregel Publications, 1959], 105). [7]ఉదాహరణకు, "మీ శత్రువులను ప్రేమించమనే" (మత్తయి 5:44), యేసు తన శిష్యులతో చెప్పినప్పుడు ప్రేమ అను పదము కొరకు ఆయన ఉపయోగించినది అగాపే యొక్క క్రియా పదము. వారి శత్రువుల పట్ల దయను కలిగియుండమని చెప్పలేదు గానీ; వారి శత్రువులకొరకు ఎల్లప్పుడు మేలైనదే చేస్తూ వారి యొక్క ప్రేమను క్రియల రూపములో చూపవలెను అని కోరుకున్నాడు. [8]Coy Roperలో, "క్రైస్తవ గృహము" అనే ట్రూత్ ఫర్ టుడే ప్రచురించిన పుస్తకమును చూడు. [9]H. Norman Wright, "Commitment to Love," *So You're Getting Married* (Ventura, Calif.: Regal Books, 1985), 51-66. మీరు మీ భార్య లేదా భర్తను ప్రేమించుటకు బద్ధులైయుంటారో ఆ నిబద్ధత గొప్ప ప్రేమకు – గొప్ప నిబద్ధతకు – అటుతరువాత గొప్ప ప్రేమ అలా అనేకమైన వాటికి మార్గమగును.